విద్యా ప్రమాణాలు పెరగాలి

దేవరకద్ర: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులు తగిన కృషి చేయాలని ఎంపీపీ రమాదేవి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పీఆర్‌టీయూ టీఎస్–2023 నూతన సంవత్సరం క్యాలెండర్ విడుదల చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర నాయకులు అశ్విని చంద్రశేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు పురేందర్‌రెడ్డి, నాయకులు అంజయ్య, రఘువర్దన్‌రెడ్డి, అంజనేయులు, సుందర్, జయమ్మ, రాణి, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బోధకాల వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ

చిన్నచింతకుంట: బోధకాల వ్యాధికి గురికాకుండా తగు జాగ్రతలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి శ్వేత సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన బోధకాల వ్యాధిగ్రస్తులకు మందుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమ కాటుతో బోధకాలు ఏర్పడుతాయన్నారు. దోమకాటుకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రతలు పాటించాలని సూచించారు. బోధకాల వ్యాధిగ్రస్తులు డీఈసీ మాత్రలను తప్పకుండా వాడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సనా, సూపర్‌వైజర్ కృష్ణయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న 'టీఎల్‌ఎం మేళా'

మహబూబ్‌నగర్ జిల్లాలోని బాలానగర్, భూత్పూర్, నవాబుపేట మండలాల్లో శనివారం నిర్వహించిన టీఎల్‌ఎం మేళా ఆకట్టుకుంది. ఈ మేళాను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం పడిన కష్టం ఎంతో అభినందనీయం కొనియాడారు.

– బాలానగర్/భూత్పూర్/నవాబుపేట:



మిడ్జిల్‌లో మేళాను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంఈఓ



నవాబుపేటలో టీఎల్‌ఎం మేలలో చౌదూర్ పాఠశాల తయారు చేసిన అక్షరవృక్షం



భూత్పూర్ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్

జడ్చర్ల టౌన్: నేటి సమాజంలో ప్రతి ఒక్కరి ఆత్మరక్షణకోసం మార్షల్‌ఆర్ట్స్‌లో ప్రావీణ్యం పొందాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాలాది రాంమోహన్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పాలాది సారికలు అభిప్రాయపడ్డారు. శనివారం పట్టణంలోని పాఠశాలలో జీకే మాస్టర్ షోటోఖాన్ ఇండియా ఆధ్వర్యంలో బెల్ట్ పరీక్ష గ్రేడింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ సయ్యద్‌అశ్వక్, ట్రస్మా అధ్యక్షుడు అయూబ్, పాఠశాల డైరెక్టర్ విష్ణువర్దన్, గోవర్దన్‌లు తదితరులు పాల్గొన్నారు.

షెగ్రిగేషన్ షెడ్ పరిశీలన

కోయిల్‌కొండ: మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో ఎక్కడపడితే అక్కడ చెత్త, ప్లాస్టిక్ వస్తువులు వేయవద్దని ఎంపీడీఓ జయరాములు అన్నారు. శనివారం మండలంలోని కాస్గుబండతండాలోని షెగ్రిగేషన్ షెడ్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ నర్సయ్య, నాయకులు సందీప్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మున్సిపాలిటీని ప్రగతిపథంలో నడిపిస్తా

జడ్చర్ల టౌన్: నూతన ఏడాదిలో మున్సిపాలిటీని అన్ని రంగాల్లోనూ ప్రగతిపథం వైపు నడిపించేందుకు కృషిచేస్తానని కమిషనర్ మహమూద్‌షేక్ స్పష్టం చేశారు. మొదటగా చెత్తను బయోమైనింగ్ చేయడం ప్రారంభిస్తామన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

బాలానగర్: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను అడ్డాకల్ మండలం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న ఓ టిప్పర్‌ను శనివారం ఎస్‌ఐ జయ ప్రసాద్ పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ధర్నాకు మద్దతు

మహమ్మదాబాద్/గండేడ్: రాష్ట్రంలో ప్రభుత్వ హయాంలో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించి అంతలోనే సర్పంచ్‌ల అనుమతులు లేకుండా మళ్లీ వారి ఖాతాల నుంచి నిధులను ఖాళీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు ధర్నా చేయడంతో వారికి కాంగ్రెస్ నాయకులు మద్దతు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, పీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

అడ్డాకుల: మండలంలోని కన్మనూర్‌కి చెందిన బాలరాజు(43) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి రూ.1.20లక్షల చెక్కును శనివారం మృతుడి భార్య భార్గవికి అందజేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు మరియు సంబంధిత వ్యక్తులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తిప్డాదంపల్లి గ్రామానికి చెందిన కీ॥శే॥ కరణ్ సింగ్ ఠాకూర్ గారికి నా క్లయింట్ కల్పన గౌర్ (సోలాపూర్, మహారాష్ట్ర) గారు కూతురు మరియు లక్ష్మీ సింగ్ గౌర్, జ్యోతి చౌహాన్, సంధ్య రాని, నీతూ పవార్, నారాయణ సింగ్ ఠాకూర్, అనురాధ సింగ్ ఠాకూర్, సాక్షి ఠాకూర్, శివాని ఠాకూర్ మొదలగు వారము చట్టబద్ధంగా మొదటి శ్రేణి వారసులుగా ఉన్నాము. మా తండ్రి కీ॥శే॥ కరణ్ సింగ్ ఠాగూర్ చనిపోయే నాటికి స్థిరాస్తి వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, తిప్డాదం పల్లి గ్రామంలో ఉన్న వ్యవసాయ పొలం సర్వే నంబర్ 159, 160, 161, 162, 163లలో గల మొత్తం భూమి 42 ఎకరములు కలదు. మా తండ్రి చనిపోయిన తర్వాత పైన తెలిపిన పట్టా భూములకు మేము వారసులం అయినందున మాకు చట్టబద్ధంగా సంక్రమించింది. ప్రస్తుతం ఇట్టి భూములు తాత్కాలికంగా నారాయణ సింగ్ ఠాకూర్ తండ్రి కరణ్ సింగ్ ఠాకూర్, అనురాధ సింగ్ ఠాగూర్ భర్త రమేష్ సింగ్ ఠాకూర్, సాక్షి ఠాకూర్ తండ్రి రమేష్ సింగ్ ఠాకూర్, శివాని ఠాగూర్ తండ్రి రమేష్ సింగ్ ఠాకూర్ మొదలగు వారి పేరు పైన రెవెన్యూ రికార్డులలో తాత్కాలికంగా నమోదు చేయబడి ఉన్నాయి. ఇట్టి వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో తమ పేరును ఆధారంగా చేసుకుని మూడవ వ్యక్తికి అమ్మడానికి ప్రయత్నం చేయుచున్నారు. ఇది ఉమ్మడి కుటుంబ ఆస్తి అయినందువలన నా క్లయింట్ చట్టబద్ధంగా వాటా కలిగి ఉన్నది. కావున ఎవరైనా వ్యక్తులు ఇట్టి భూములను కొనడానికి ప్రయత్నం చేసినట్లయితే ఇట్టి కొనుగోలు చెల్లనేరదు. కావున నా క్లయింట్‌ను సంప్రదించకుండా జరిగే ఎలాంటి బదలాయింపులు చట్టబద్ధంగా చెల్లనేరవు. కావున కొనుగోలుదారు జరిగే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. నా క్లయింట్ చట్టబద్ధ హక్కు కోసం కోర్టులో దావావేయడానికి సిద్ధంగా ఉన్నది. కావున కొనుగోలుదారులు ఎవరైనా ఉన్నట్లయితే పై విషయాన్ని గమనంలోకి తీసుకుని నా క్లయింట్ లేదా న్యాయవాదిని సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది.

సం/- K.GOPAL Advocate
Enrl.No.AP/382/2002
Tandur, Vikarabad District.
Cell No. 9676913032,
8880329777, 8308362255